భారీ వర్షం..జనజీవనం అస్తవ్యస్తం

- పలు రోడ్లపై కూలిన చెట్లు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం
- పలు రహదారుల్లో పొంగిపొర్లిన వరదనీరు..రాకపోకలకు ఇబ్బంది
- రంగంలోకి డీఆర్ఎఫ్ బృందాలు..

కొత్తపేట డివిజన్, సత్యానగర్‌లో రోడ్డుపై కూలిపోయిన చెట్టును పరిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్, తదితరులు

ఎల్బీనగర్, సెప్టెంబర్ 2 : ఎడ తెరిపిలేకుండా కురిసిన వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఎల్బీనగర్ మూడు సర్కిళ్లలోని ప్రధాన రహదారులు, కాలనీల ఇంటర్నల్ రహదారులు వరదనీటితో నిండిపోయాయి. లోతట్టు ప్రాంతాల్లో వరదనీరు చేరడంలో ప్రజలు అవస్థలకు గురయ్యారు. పలు ప్రాంతాల్లో చెట్లు కూలిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఎల్బీనగర్ జోన్ పరిధిలోని హయత్‌నగర్, సరూర్‌నగర్, ఎల్బీనగర్ సర్కిళ్ల పరిధిలోని వరద ముంపు ప్రాంతాల్లో అధికారులు పర్యటించి సహాయక చర్యలు చేపట్టారు. సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని హుడా కాలనీ, చైతన్యపురి, సత్యానగర్ ప్రాంతాల్లో చెట్లు విరిగి రోడ్లపై పడటంతో పాటు విద్యుత్ తీగలపై పడ్డాయి. చైతన్యపురి డివిజన్, ఫణిగిరి కాలనీలో వరద తీవ్రత ఉధృతంగా ఉండటంతోపాటు పలు నివాసాల్లోకి నీరుచేరి ఇక్కట్లకు గురి అయ్యా రు. కొత్తపేట డివిజన్‌లోని ఎస్ఆర్ఎల్ కాలనీలో రోడ్లపై వరదనీరు పోటెత్తడంతో కాలనీవాసులు అవస్థలకు గురయ్యారు. ఉప కమిషనర్ సుజాతతో పాటు ఇంజినీరింగ్ విభాగం అధికారులు, డీఆర్ఎఫ్ బృందాలు వెంటనే స్పందించి చెట్లను తొలగించడంతో పాటు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. హయత్‌నగర్ సర్కిల్‌లోని ఎల్బీనగర్ రింగ్‌రోడ్డు చౌరస్తా జాతీయ రహదారిపై సితారా హోటల్, రెయిన్‌బో ఆసుపత్రి, నాగోలు సాయినగర్ లక్కీ హోటల్, నాగోలు చెరువు నుండి మూసీ నదిలో కలిసే ప్రాంతాల్లో వరదనీరు నిలిచి కాలనీవాసులకు, రహదారుల్లో ప్రయాణించే వారికి తీవ్ర ఇబ్బందులు కలిగాయి. ఈ సమాచారం తెలుసుకున్న వెంటనే ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య, ఎస్ఈ అశోక్‌రెడ్డి, ఈఈ రమేశ్ బాబుతో పాటుగా జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది సంఘటనా స్థలాలకు చేరుకుని వరదనీటిని తొలగించే పనులు చేపట్టారు. ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లోనూ వరదనీటితో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. వరదనీటి ఉధృతి ఉన్న ప్రాంతా ల్లో ఉప కమిషనర్ సేవా ఇస్లావత్, ఈఈ కార్తిక్‌తో పాటుగా డీఆర్ఎఫ్ బృందాలు పర్యటించి వరదనీటిని తొలగింపజేశారు.

హయత్‌నగర్ డివిజన్‌లో వరద ముంపు ప్రాంతాల్లో పనులు చేయిస్తున్న హయత్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య, ఎస్ఈ అశోక్‌రెడ్డి

బాలాపూర్ రోడ్డు పనులను పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయండి

- సమస్యలు లేకుండా చూడాలి
- సమన్వయంతో పనిచేయాలి
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్

బడంగ్‌పేట, సెప్టెంబర్ 2 : బాలాపూర్ నుంచి చాంద్రాయణగుట్ట రోడ్డును రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ సోమవారం పరిశీలించారు. బాలాపూర్ గణనాథుని శోభాయాత్ర కొనసాగే ప్రాంతాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ పనులు లేకుండా చూడాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు. పారిశుధ్యం లోపించకుండా చూసుకోవాలన్నారు. వీధి దీపాలు వేయించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని, వినాయక ఉత్సవాలు అయిపోయే వరకు అధికారులు అందరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించ కూడదన్నారు. కార్యక్రమంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కమిషనర్ రఘు కుమార్, కార్పొరేటర్లు, ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నీరంజన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

చేనేత వస్త్ర ప్రదర్శన..

ఆర్కేపురం, సెప్టెంబర్ 2 : చేనేత కళాకారులను మరింత ప్రోత్సహించే లక్ష్యంతో అల్కాపురి కమ్యూనిటీ హాల్‌లో చేనేత హస్తకళ వస్తువుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు కళా స్కిల్ సొసైటీ ప్రతినిధి వికాస్ జైన్ తెలిపారు. పోచంపల్లి చీరలు, బెడ్ షీట్స్, తదితర వస్త్రాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ ప్రదర్శన సెప్టెంబర్ 16 వరకు ఉంటుందని తెలిపారు.

లోతట్టు కాలనీల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

డీసీ తిప్పర్తి యాదయ్య

ఎల్బీనగర్‌లో వరద సహాయక పనులను పర్యవేక్షిస్తున్న డీసీ తిప్పర్తి యాదయ్య

మన్సూరాబాద్, సెప్టెంబర్ 2: భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు కాలనీల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య సూచించారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ఎల్బీనగర్ రింగ్‌రోడ్డు సమీపంలోని సితార గ్రాండ్ హోటల్, చింతలకుంటలోని రెయిన్‌బో హాస్పిటల్, నాగోల్, అల్కాపురిచౌరస్తాలోని లక్కీ హోటల్ వద్ద వరదనీరు నిల్వ ఉండకుండా చేపట్టిన సహాయక చర్యలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ.. లోతట్టు కాలనీలతోపాటు వరదనీరు నిలిచే ప్రధాన కూడళ్లలో వాహనదారులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎగువ కాలనీల నుంచి వస్తున్న వరద నీరు నేరుగా మూసీలోకి వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగింపజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ అశోక్‌రెడ్డి, ఈఈ రమేశ్‌బాబు, ఏఈ రాకేశ్, నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అంధ బాలికలకు మరింత రక్షణ కల్పించాలి

రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య

మలక్‌పేట, సెప్టెంబర్ 2 : అంధ బాలికల వసతిగృహాల పరిసరాల్లో రాత్రిపూట పెట్రోలింగ్ వాహనాల గస్తీని పెంచి.. బాలికలకు మరింత రక్షణ కల్పించాలని రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య పోలీస్ ఉన్నతాధికారులకు విన్నవించారు. భారీ వర్షాల నేపథ్యంలో వసతిగృహాల్లో పరిస్థితులను సమీక్షించేందుకు సోమవారం ఆయన.. రంగారెడ్డి జిల్లా డీడబ్ల్యూఓ పద్మజ, వికలాంగుల సంక్షేమశాఖ హాస్టల్ ఇన్‌చార్జి అరుణతో కలిసి సరూర్‌నగర్ అంధ బాలికల వసతిగృహాన్ని, చంపాపేట శారీరక హోం హాస్టల్‌ను సందర్శించి.. సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక ఏసీపీతో ఫోన్లో మాట్లాడిన ఆయన అంధ బాలికల వసతిగృహ పరిసరాల్లో పెట్రోలింగ్‌ను పెంచాలని, నిత్య పర్యవేక్షణ ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వసతిగృహాల్లో చోటు చేసుకుంటున్న సమస్యల నేపథ్యంలో అంధ బాలికలకు మరింత రక్షణను కల్పించాలని అన్నారు. వసతిగృహాల్లో ఎలాంటి సమస్యలున్నా బాలికలు వసతిగృహ ఇన్‌చార్జి అరుణకుగానీ, వార్డెన్లకుగానీ తెలియజేయాలని సూచించారు.

పార్కు స్థలం కబ్జా ..

బడంగ్‌పేట, సెప్టెంబర్ 2 : బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ 18వ డివిజన్‌లో 2200 గజాల పార్కు స్థలం కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానికులు తిమ్మని గిరీశ్, రవి, నీరుడు శ్రీరాములు, పగడాల ఉమేశ్‌లు సోమవారం కమిషనర్ రఘు కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. బై నంబర్లు వేసి రిజిస్ట్రేషన్ చేసి.. డోర్ నంబర్లు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. పేదవాడు 60 గజాల స్థలంలో ఇల్లు కట్టుకుంటే క్షణాల్లో కూల్చివేసే అధికారులకు ఈ అక్రమ నిర్మాణాలు కన్పించడం లేదా అన్నారు.

వేగంగా చెరువు సుందరీకరణ పనులు

ఆ దిశగా అధికారులు పని చేయాలి : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మీర్‌పేట పెద్ద చెరువు కట్టపై హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, సెప్టెంబర్ 2: పెద్ద చెరువు సుందరీకరణ పనులను త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్, 11వ డివిజన్ పరిధిలో ఉన్న పెద్ద చెరువు కట్టపై ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా చెరువు పరిసర ప్రాంతాలను ఆమె పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ..చెరువు సుందరీకరణ పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అభివృద్ధికి సంబంధించిన పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చెరువు పరిసరాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నిరవధికంగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కాకుండా చూస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి, కమిషనర్ జ్ఞానేశ్వర్, డీఈఈ వెంకన్న, స్థానిక కార్పొరేటర్ ధనలక్ష్మి రాజ్‌కుమార్, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంటువ్యాధులు రాకుండా చూడాలి

కందుకూరు, సెప్టెంబర్ 2 : హాస్టల్‌లో నివాసం ఉంటున్న విద్యార్థులకు అంటువ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. విషజ్వరాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత మండల వైద్యాధికారులపై ఉందని పేర్కొన్నారు.కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ పద్మావతి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో గల కేజీబీవీ, నెదునూరు హాస్టల్, మాడల్ స్కూల్ హాస్టల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించారు. ఈ క్యాంపులను ఆయన సందర్శించి పలు సూచనలు చేశారు.పరిసరాలతో పాటు వంట గదులు, మూత్రశాలలు, మరుగు దొడ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీజినల్ వ్యాధులు సంభవిస్తున్నాయని, జాగ్రత్తగా ఉండాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వంట పాత్రలతో పాటు మూత్రశాలలను, మరుగు దొడ్లను శుభ్రంగా ఉంచుకొని బ్లీచింగ్ పౌడర్‌ను చల్లాలని సూచించారు. ఆయన వెంట డిప్యూటీ డీఅండ్ఎచ్‌వో శ్రీనివాస్, ఏఎన్ఎం అర్చన, ఆశవర్కర్ అనిత టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

కందుకూరు, సెప్టెంబర్ 2 : రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను కొనసాగించాలని నాన్‌గెజిటెడ్ ఎంప్లాయిస్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండీ గౌస్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఆర్‌డీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు గుదిబండగా మారిన సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి తమకు తీపికబు రు చెబుతారని భావించామని.. కానీ మాట తప్పారని వివరించారు. ఈ విషయంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభు త్వం కూడ చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌డీఓ కార్యాలయం ఏవో రాజు, రాజేశ్వరి, షేక్ అయూబ్, విశ్వనాథ్, ప్రశాంత్, రాంచందర్, రాజు, బాల్‌రాజ్, నర్సింహ, మల్లేశ్ పాల్గొన్నారు.

డబీర్‌పురాలో వంద పడకల దవాఖాన

ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అహ్మద్ బలాల

అజంపురా వార్డు కార్యాలయాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బలాల

సైదాబాద్, సెప్టెంబర్ 2: పాతబస్తీ ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో పెట్టుకొని డబీర్‌పురాలో వంద పడకల దవాఖాన ఏర్పాటు కోసం స్థలాన్ని సోమవారం మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల వైద్యశాఖ అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా డబీర్‌పురా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ దవాఖానను పరిశీలించామని, వాటి స్థానంలో నూతన భవన నిర్మాణానికి ఎంతో అనుగుణంగా ఉంటుందన్నారు. శిథిలావస్థకు చేరిన రెండు దవాఖానలను ఇక్కడి నుంచి తొలగించి, పురాతన రెండు భవనాలను కూల్చివేసి వాటి స్థానంలో కొత్త భవన నిర్మాణాన్ని చేపడుతామని తెలిపారు. సువిశాలమైన ప్రదేశంలో వంద పడకల దవాఖాన భవన నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను అదేశించారు. చావునీ డివిజన్ పరిధిలోని గోల్డెన్ బేకరీ సమీపంలోకి అజంపురా వార్డు కార్యాలయాన్ని మార్చడం వల్ల అందరికీ అనుకూలంగా ఉంటుందన్నారు. అదే విధంగా అజంపురా వార్డు కార్యాలయం ఆవరణలోకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వార్డు కార్యాలయానికి ఎదురుగా ఉన్న కమ్యూనిటీ హాల్‌లోకి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను మారుస్తున్నామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, అజంపురా వార్డు కార్యాలయాల తరలింపును వేగవంతం చేయాలని, అదే విధంగా నూతన భవన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అజంపురా, చావునీ డివిజన్‌ల కార్పొరేటర్లు అబ్రార్, సలాం షాహెద్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హయత్‌నగర్ పబ్లిక్ స్కూల్ 2009-10 విద్యా సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం హయత్‌నగరలోని ఓ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరుపుకున్నారు. 14 సంవత్సరాల అనంతరం కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులు, అనుభూతులను పంచుకున్నారు. – మన్సూరాబాద్, సెప్టెంబర్ 2

మహేశ్వరంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2003లో పదవ తరగతి పూర్వ విద్యార్థులు సోమవారం కాకి సత్యనారాయణ గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఒకే సారి 140 మంది విద్యార్థులు 22 సంవత్సరాల తర్వాత కలుసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. – మహేశ్వరం, సెప్టెంబర్ 2

విధులను సక్రమంగా నిర్వహించాలి

కందుకూరు, సెప్టెంబర్ 2 : విధులను సక్రమంగా నిర్వహించాని రంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్ తెలిపారు. మండల పరిధిలోని కొత్తగూడ గ్రామ పంచాయతీని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులను తనిఖీ చేశారు.ఎస్సీ కాలనీలో అక్కడక్కడ నీరు నిలవడంతో శానిటేషన్ సక్రమంగా చేయడం లేదా అని పంచాయతీ కార్యదర్శిని మందలించారు. ఫాకింగ్ కూడా చేయడం లేదని, కాంపోస్టు యార్డు వద్ద తడి చెత్త, పొడి చెత్త, సెగ్రిగేషన్, మెంటేన్ చేయడం లేదని డిమాండ్ నోటీసులు ఇవ్వడం లేదని కార్యదర్శి ఉమాదేవిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపీడీఓ సరిత, ఎంపీఎచ్ఓ గీతలు ఉన్నారు.

వృద్ధుడు అదృశ్యం

పరవస్తుక్రిష్ణ(ఫైల్)

మన్సూరాబాద్, సెప్టెంబర్ 2: ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఓ వృద్ధుడు అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. నాగోల్, జైపురికాలనీ, రాజ్యలక్ష్మి కాలనీకి చెందిన పరవస్తు క్రిష్ణ (75) గత నెల 30 న ఇంట్లో నుంచి బయటకు వెళ్లి.. ఇప్ప టి వరకు రాలేదు. పలు ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యుల మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

శక్తినగర్ కాలనీ కార్యవర్గం

వనస్థలిపురం, సెప్టెంబర్ 2 : ఎట్టకేలకు కోర్టు జోక్యంతో 14ఏళ్ల తర్వాత శక్తినగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు జరిగాయి. కోర్టు నియమించిన అడ్వకేట్ కమిషన్ బి.గోపాల్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా అబ్బనగోని అజయ్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా వంగాల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎండి ఖాదర్, కోశాధికారిగా కిష్టయ్యలు ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా వాకిటి శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, యాదగిరిరెడ్డి, సుధాకర్ రెడ్డి, మస్నా శ్రీనివాస్ పాల్గొన్నారు.

వినాయక నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో సరూర్‌నగర్ సర్కిల్‌లోని అన్ని విభాగాల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సరూర్‌నగర్ ఉప కమిషనర్ సుజాత

ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలోని అన్ని విభాగాల అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న డీసీ సేవా ఇస్లావత్

వినాయక ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- సరూర్‌నగర్, ఎల్బీనగర్ సర్కిళ్ల డీసీలు సుజాత , సేవా ఇస్లావత్

ఎల్బీనగర్, సెప్టెంబర్ 2 : వినాయక ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సరూర్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ సుజాత సూచించా రు. సోమవారం సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో వినాయక ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై అన్ని విభాగాల అధికారులు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులతో సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ సుజాత మాట్లాడుతూ.. వినాయక మండపాలు, నిమజ్జనం చేసే రహ దారుల్లో రోడ్ల మరమ్మతులతో పాటు, చెట్లు అడ్డు లేకుండా చూడాలని, విద్యుత్ శాఖ , హార్టికల్చర్ అధికారులు సమన్వ యంతో పనులు చేయాలన్నారు. సర్కిల్ పరిధిలోని సరూర్‌నగర్ చెరువు ప్రాంతంలో నిమజ్జన కార్యక్రమం మూడోరోజు నుండే కొనసాగనున్న నేపథ్యంలో అన్ని శాఖలు, విభాగాల అధికారులు సమన్వయంతో పనులు చేయాలన్నారు. వినాయక ఉత్సవాలతో పాటు నిమజ్జన ఏర్పా ట్లలో ఎలాంటి లోటు రాకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట, చైతన్యపురి కార్పొరేటర్లు పవన్‌కుమార్, రంగానర్సింహా గుప్తా, ఈఈ శ్రీనివాస్, ఏపీసీ ప్రతాప్, డీఈ చందనతో పాటు అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ సర్కిల్‌లో..

గణేశ్ ఉత్సవాలు, నిమజ్జనం ఏర్పాట్లపై ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలోని అన్ని విభాగాల అధికారులు, కార్పొరేటర్లు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులతో సమీక్షా సమావేశాన్ని సర్కిల్ ఉప కమిషనర్ సేవా ఇస్లావత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు వినా యక ఉత్సవాలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగు జాగ్రత్తలు, ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అన్ని డివిజన్లలో వినాయక ఉత్సవాల ప్రాంతాల్లో, నిమజ్జన దారుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఉప కమిషనర్ కోరారు. కార్యక్రమంలో హస్తినాపురం, చంపాపేట , లింగోజిగూడ కార్పొరేటర్లు సుజాత నాయక్, వంగా మధుసూదన్ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డితో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

మలక్‌పేట, సెప్టెంబర్ 2: వినాయక చవితి ఉత్సవాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా జరిగేలా చూడాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు జోనల్ కమిషనర్‌ను కోరారు. వినాయక చవితి ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో సోమవారం భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు పూల్‌బాగ్‌లోని జోనల్ కమిషనర్ కా ర్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. వినాయక చవితి ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని, నిమజ్జన దారుల్లో విద్యుత్ వైర్లు, కేబుల్ వైర్లు, చెట్ల కొమ్మల తొలగింపు, రహదారులపై గుంతల పూడ్చివేత, తదితర పనులు చేపట్టాలని కోరారు. మండపాల పరిసరాల్లో అపరిశుభ్రతకు తావులేకుండా డెబ్రిస్, చెత్త, చెదారాన్ని తొలగించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. నిమజ్జనాలు జరిగే చెరువుల్లో గుర్రపుడెక్క, మురికిని తొలగించాలని, తాత్కాలిక పాండ్స్ ఏర్పాట్లు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణేశ్ ఉత్సవసమితి మధుసూదన్‌రెడ్డి, మహేందర్, రవీందర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, నిరంజన్‌యాదవ్, సహదేవ్ యాదవ్, సుభాష్ చందర్‌జీ, ఉదయ్, బాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వినోద్, ముఖేష్,ఈశ్వర్ పాల్గొన్నారు.

శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం

మన్సూరాబాద్, సెప్టెంబర్ 2: నాగోల్ డివిజన్, శ్రీసాయినగర్‌కాలనీలోని శ్రీ దుర్గాదేవి దేవాలయ ప్రాంగణంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవాలను సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ పోచబోయిన గణేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వార్షికోత్సవాల్లో భాగంగా ఆలయంలో స్వామి వారికి మహన్యాస రుద్రాభిషేకం, సహస్రనామ బిల్వార్చన, 108 కలశాలతో అభిషేకం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయానికి పెద్ద ఎత్తున హాజరైన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బాలమురళీకృష్ణ, కమిటీ సభ్యులు యాదగిరి, హన్మంతరావు, రవి, మురళి, రమణమూర్తి, కృష్ణమూర్తి, సత్తిరెడ్డి, వినోద్, ప్రమోద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

రంగారెడ్డి జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి

కస్తూర్బా బాలికల పాఠశాలలో బియ్యాన్ని పరిశీలిస్తున్న కృష్ణారెడ్డి

కందుకూరు, సెప్టెంబర్ 2 : హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని రంగారెడ్డి జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం ఆయన.. మండల కేంద్రంలోని ప్రభుత్వ కస్తూర్బా బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు అందిస్తున్న భోజనంతోపాటు మూత్రశాలలు, మరుగుదొడ్లు, వంట గది, తరగతి గదులను పరిశీలించి.. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మట్లాడుతూ.. ఇబ్బందులు ఉంటే తక్షణమే అధికారుల దృష్టికి తీసుకరావాలని సూచించా రు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు. విద్యార్థు లను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విధుల పట్ల అలసత్వం వహించవద్దని సూచించారు. తనిఖీలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేనట్లుగా గుర్తించామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, కొత్తగూడ పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ Mr. పట్టం మహేష్, S/o. పట్టం రమేష్ బాబు, సుమారు 49 సంవత్సరాలు, Occ: వ్యాపారం, R/o. H.No. 16-2-705/1/12/A, ప్రొఫెసర్స్ కాలనీ, మలక్‌పేట్, హైదరాబాద్-500036. తేది: 31-07-2024న ఉదయం 9.00 గంటలకు అతను తన ఇంటి నం. 16-2-705/1/12/A, ప్రొఫెసర్ కాలనీ, మలక్‌పేట్, హైదరాబాద్ నుండి తన కార్యాలయం శ్రీయాస్ హెవెన్, 3వ అంతస్తు, ప్రొఫెసర్స్ కాలనీ, మలక్‌పేట్, హైదరాబాద్‌కు నడిచి వెళుతుండగా తన G1&G2 అగ్రిమెంట్ ఆఫ్ సేల్ మరియు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ డాక్యుమెంట్లు నం. 3442/2022 మరియు 3443/2022, తేది: 28-05-2022, SRO, గోల్కొండ, ఫ్లాట్‌ల నం. G1&G2కి సంబంధించిన దస్తావేజులు గల సంచి పోయింది. ఇట్టి దస్తావేజులు, G1 మరియు G2 ప్లాట్లు, ఇంటి నెంబరు 10-5-20, 10-5-20/1 మరియు 10-5-20/2, రాయల్ హోమ్స్ రమేష్ సెరీస్ PCH అపార్ట్‌మెంట్, మాసాబ్ ట్యాంక్, హైదరాబాద్ గల దానికి సంబంధించినది. అతను తన దస్తావేజులు కనుగొనడానికి అన్ని ప్రయత్నాలు చేశాడు. కానీ అతను కనుగొనలేకపోయాడు.
పైన పేర్కొన్న పత్రాలను ఎవరైనా గుర్తించినట్లయితే, దయచేసి దిగువ పేర్కొన్న చిరునామాలో అందజేయండి. పేర్కొన్న ఒరిజినల్ పత్రాలను తిరిగి ఇచ్చిన తరువాత, తగిన అవార్డు ఇవ్వబడుతుంది.

Sd/- కొండా శ్రీనివాస్,
న్యాయవాది
3-3-222, ఎల్‌బి నగర్
హైదరాబాద్-500074.
మొబైల్: 9030923923